రాగం :
తాళం :
గానం :
రచన : ఆచార్య జి.వి. సుబ్రమణ్యం
సంగీతం : కె. రామాచారి

# 76. చిన్నారి

ప || చిన్నారి పాపాయి చిరునవ్వు నవ్వాలి

నవ్వులో రతనాలు నాట్యాలు చేయాలి

ముద్దులొలికే మాట ముత్యాలు చిలకాలి

పాటల్లో కైతల్లు మల్లలై మొలవాలి || చిన్నారి ||

చ || 1 పాటల్లో నా పాప పల్లవై సాగాలి

ఆటల పోటీలో మేటియై గెలవాలి

కోటలో రాజులు కట్నాల విన్వాలి

బంగారు పూసల పల్లకీ నెక్కాలి || చిన్నారి ||

చ || 2 కుడ్యాల జీవాలు కుంచెలో నింపాలి

శిల్పాల రూపాలు కల్పనలు చేయాలి

అందాల పాపాయి చెందురుని నవ్వాలి

చక్కని చుక్కలకు చుక్కాని కావాలి || చిన్నారి ||